# TELUGU Andhra Pradesh (CODE 107)
# CLASS – XII. (2021 – 22)
# Term-II
# Marking Scheme

**Time :- 2Hrs** **Total :- 40 Marks**

---

**మూల్యాంకన సూచనలు**

1. 8 అక్షరదోషాలకు 1 మార్కు వంతున తగ్గించాలి.

2. చక్కటి వాక్యనిర్మాణంతో అర్థవంతంగా, దోషరహితంగా వ్రాసిన జవాబులకు పూర్తి మార్కులు ఇవ్వ వచ్చు.

**భాగము - ఎ**

1.ఈ క్రింది వృత్తపద్యాలలో ఒక దానిని గూర్చి అడిగిన విధంగా రాయండి. 1×3=3

i ) క్రింది పద్యపాదానికి గురు,లఘువులు గుర్తించి గణ విభజన చేసి ఏ పద్యమో,తెలిపి యతి స్థానం గుర్తించండి.

' నీరము తప్త లోహమున నిల్చి యనామకమై నశించి నా '

ii ) ' మత్తేభం ' వృత్త పద్య లక్షణాలను తెలపండి.

మార్కుల విభజన

| | |
|---|---|
| గణవిభజన గురులఘువులు :- | 1Mark |
| ఏ పద్య ఛందో వృత్తం :- | 1 Mark |
| యతి స్థానం :- | 1 Mark |

జవాబు

U I I. UI U. I I I U I I U I I U I U I U

నీరము తప్తలో. హమున నిల్చియ నామక మై నశిం చి నా '

ఉత్పలమాల

యతి - 1 - 10 నీ - ని

ii జవాబు మత్తేభము

లక్షణం

1) మత్తేభ పద్యములో, నాలుగు పాదాలు ఉంటాయి.

2) ప్రతి పాదంలోనూ, 'స, భ, ర, న, మ, య, వ అనే గణాలు వరం ఉంటాయి.

3) ప్రతి పాదంలో మొత్తం 20 అక్షరాలు ఉంటాయి.

4) పద్య పాదంలో మొదటి అక్షరానికీ, 14వ అక్షరానికి యతిమైత్రి ఉంట-

5) ప్రాసనియమం ఉంటుంది.

2. . ఈ క్రింది వానిలో ఒక దానిని గూర్చి అడిగిన విధంగా రాయండి. 1×3=3

i ) " వదిన ముందరికి అరుగుదెంచె పుత్తడి బొమ్మ రీతి పొలతి సుభద్ర " దీనిలో ఏ అలంకారము ఉన్నదో తెలిపి , దానిని వివరించండి

ii ) " అతిశయోక్తి అలంకారము " ను లక్ష్య , లక్షణ సహితంగా వివరించండి.

మూల్యాంకనం

అలంకారం గుర్తించిన 1 Mark

ఉపమేయం సుభద్ర . ఉపమానం పుత్తడిబొమ్మ 1 Mark

ఉపమేయాన్ని ఉపమానంతో చక్కని సాదృశ్యాన్ని మనోహరంగా వర్ణించుట ఉపమాలంకారం. 1 Mark

అతిశయోక్తి :

ఉదాహరణ :- " చుక్కలు తల పూవులుగా

నక్కజముగా మేను పెంచి యంబర వీథిన్

వెక్కసమై చూపట్టిన

నక్కోమలి ముదము నొందె నాత్మస్థితికిన్

లక్షణము : ఒక వస్తువు యొక్క స్థితిని, గుణాన్ని లేదా స్వభావాన్ని, ఉన్నదానికంటే ఎక్కువగా వర్ణిస్తే, అది "అతిశయోక్తి అలంకారం" అవుతుంది. ఉదాహరణ : ఈ పాఠ్య పుస్తకంలో కవయిత్రి మొల్ల 'హనుమత్సందేశము అనే పద్యభాగంలో, ఒక చక్కని అతిశయోక్తిని చెప్పింది. సీతాదేవి కోరిక మేరకు, హనుమంతుడు, తన చిన్న వానర దేహాన్ని, విపరీతంగా పెంచాడు.

| | |
|---|---|
| లక్షణము | 1 Mark |
| లక్ష్యము , వివరణ | 2 Mark |

## భాగము - బి

3. క్రింది గద్యాంశమును చదివి అడిగిన ప్రశ్నలకు సరియైన సమాధానమును వ్రాయుము . ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు నిర్ణయించటం జరిగింది . సరైన జవాబులకు పూర్తి మార్కులు 3 × 2 = 6

**జవాబులు**

| | |
|---|---|
| i ) లక్ష్మంబా , రామయ్య | 1 Mark. |
| తాత రామలింగయ్య. | 1Mark |
| ii ) అష్టదిగ్గజములలో ఒకరు | 1 Mark |
| కాళీమాత వరప్రసాదం. | 1 Mark |

iii ) గార్లపాటి 1Mark తెనాలినుంచి వచ్చారు కాబట్టి తెనాలి 1 Mark

## భాగము - సి

4. క్రింది వానిలో ఒకదానికి 200 పదాలలో వ్యాసం వ్రాయండి. 1× 5 = 5

i ) డిజిటల్ ఇండియా.

ii ) విద్యార్థులు. సంఘ సేవ.

iii ) నూతన విద్యా విధానం 2020

మూల్యాంకనం

ఉపోద్ఘాతం :- 1Mark

విషయవివరణ :- 3Marks

ముగింపు : - 1Mark

అక్షరదోషాలు లేని సమగ్రమైన జవాబుకు పూర్తి మార్కులు .

**భాగము - డి**

5. క్రింది వానిలో ఒక దానికి 20 వాక్యాలలో సమాధానం రాయండి. 1×4=4

i ) ఆడిదము సూరకవి చాటుపద్యాన్ని వివరించండి?

ii ) నీకు తెలిసిన వేమన నీతులను సోదాహరణంగా వివరించండి.

i ) జవాబు అడిదము సూరకవి, విజయనగరంలో, పూసపాటి విజయ రామరాజు దగ్గర, ఆస్థానకవిగా ఉండేవాడు. ఒకసారి విజయ రామరాజు, సూరకవి పై కోపం వచ్చి, సూరకవిని తన ఆస్థాన పదవి నుండి తొలగించాడు. తరువాత విజయరామరాజు ఒకసారి బాదుల్లాఖాన్తో యుద్ధం చేయబోయి, ఓడిపోయి తిరిగివచ్చాడు. ఆ సందర్భంలో అడిదము సూరకవి, ఒక చాటుపద్యం ఇలా చెప్పాడు. "ముల్లు యొక్క వాడి, మెత్తని అరటాకు మీదనే కాని, మంటపై చెల్లదు. అలాగే బీదవారైన తమ మీదనే కాని, విజయ రామరాజు తీక్షత్వము, వాడి, బాదుల్లాఖాను మీద, పనిచేయవు" అని ఆ చాటుపద్యంలో సూరకవి చెప్పాడట.అలాగే ఒకసారి విజయ రామరాజు, బాదుల్లాఖానును తరిమివేసిన సందర్భంలో, అడిదము సూరకవి విజయరామరాజును పొగడుతూ, ఇలా చాటువు చెప్పాడట.

"ఢిల్లీ లోపల, గోలకొండ పురి నిండన్, నీ ప్రశంసల్"

అక్షరదోషములు లేని సమగ్రమైన జవాబుకు పూర్తి మార్కులు.

ii జవాబు

దానము ఇవ్వడానికి పాత్రము :- 1Mark

అహింసా వ్రతము పాటించడం :- 1 Mark

శౌర్యప్రదర్శన :- 1 Mark

ప్రపంచంలో ధన ప్రాధాన్యం : - 1 Mark

6. క్రింది వానిలో ఒకదానికి అర్థ , సందర్భాలని వివరించండి. 1×2 = 2

i ) .కొండ అద్ధమందు కొంచెమై యుండదా.

ii ) పన్నుగ పలనాటి సీమ ప్రజ లందరికిన్

పరిచయం : - 1/2 Mark

సందర్భం:- 1/2 Mark

అర్థం:- 1 Mark

i ) జవాబు

6. కొండ అద్ధమందు కొంచెమై యుండెదా !

కవి పరిచయం - ఈ వాకా రాళపల్లి అనంత కృష్ణ శర్మగారు ఈ 2013 న వేమన కవిత్వం అను పాఠంలోని

సందర్భం:- తెలుగు వారికి వేమన కవిని, ఆయన కల్వాన్ని పరిచయం చేసే సందర్భంలో రచయిలు చెప్పినది .

భావం : - అనుకూలత లేనప్పుడు, గొప్పవాళ్లమని చెప్పుకోకూడదు. అణగి మణగి ఉండడం తక్కువగాదు పెద్ద ఎత్తుగా ఉన్న కొండను అద్దంలో చూస్తే చిన్నదిగానే ఉంటుంది కదా అని వేమన చెప్పారని భావం,

ii ) పన్నుగ పలనాటి సీమ ప్రజలందరికి

కవి పరిచయం:- ఈ వాక్యం డా॥ సి.నారె. రచించిన చాటువులు అను పాఠం లోనిది

సందర్భం :- పలనాడు ప్రాంతంలో శ్రీనాథుడు చెప్పిన చాటువును ,రచయిత చెప్పిన సందర్భంలోనిది

భావం :- జొన్నకడుగు, జొన్నగంజి , జొన్న అన్నము మొదలు జొన్న పదార్థాలు తప్ప పలనాట సీమలోని ప్రజలు వరి అన్నం లేదని భావము.

7. క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతి పదార్థ , తాత్పర్యములు రాయండి. 1×4 =4

i ) విపరీత ప్రతి భాషలేమిటికి నుర్వీనాధ! ఈ పుత్ర గా

త్ర పరిష్వంగ సుఖంబు. సే కొనుము ముక్తాహార కర్పూర సాం

ద్ర పరాగ ప్రసరంబు జందనము జంద్ర జ్యోత్స్న యుం బుత్ర గా

త్ర పరిష్వంగమునట్లు జీవులకు హృద్యంబే కడున్ శీతమే ?

ii ) తమ్ముని గూడి పుణ్య గుణ ధాముఁడు, రాముఁడు వచ్చి మాల్యవం

తమ్మున సైన్య సంఘము ముదంబునఁ గొల్వఁగ నుండి, భూమిపై

మిమ్ములఁజూచి రండనుచు మేటి కపీంద్రులఁ బుచ్చి, యందు మొ

త్తమ్ముగ మమ్ముఁ గొందఱను దక్షిణ భాగము చూడఁ బంపుచున్

అన్వయక్రమము :- 1 Mark

పదవిభజన :- 1 Mark

ప్రతిపదానికి అర్థం 2 Marks

i ) జవాబు

8. క్రింది వానిలో ఒక దానికి 20 వాక్యాలలో సమాధానం రాయండి. 1×4 = 4

i ) గృహస్థ ధర్మం గొప్పతనం గురించి శకుంతల తెలిపిన తీరును వివరించండి ?

ii )శ్రీరాముని వీరత్వమెట్టిది ? వివరించండి ?

ఇచ్చిన ప్రశ్నలలో ఒక ప్రశ్నకు జవాబు రాయాలి 1×4= 4

అక్షరదోషములు లేని సమగ్రమైన జావాబుకు పూర్తి మార్కులు.

i ) జవాబు

గృహస్థధర్మం యొక్క గొప్పతనం

గృహిణి యొక్క గొప్పతనం.

భార్యా భర్తల సంబంధం విలువలు .

గృహస్థ ధర్మంలో పుత్రుని పాత్ర .గృహస్థాశ్రమ ధర్మానికి భర్త , భార్య, పుత్రుడు, సత్యము మూలస్థంభాలు.

ii ) జవాబు

శ్రీరాముని వీరత్వాన్ని గూర్చి హనుమంతుడు సీతకు ఇలా వివరించాడు.

1) సుగ్రీవుడికి అతని అన్న వాలి నుండి భయం లేకుండా, రాముడు సుగ్రీవుడికి అభయప్రదానం చేశాడు.

2) దుందుభి అనే రాక్షసుని అస్థి పంజరాన్ని తన కాలి గోటితో రాముడు దూరంగా తన్ని పారవేశాడు.

3) ఏడు తాటి చెట్లనూ రాముడు ఒక్క బాణంతో కూలగొట్టాడు.

4) రాముడు వాలిని తన అద్భుత శక్తితో కూలగొట్టాడు.

5) రాముడు సుగ్రీవుడికి వాలి భార్య తారను ఇప్పించాడు.

6) వాలి కుమారుడు అంగదుడిని కిష్కింధా రాజ్యానికి రాముడు యువరాజును చేయించాడు.

7) రాముడు వానర సైన్యంతో కదలి వచ్చి మాల్యవంతము అనే పర్వతంపై సైన్యంతో నిలిచాడు.

8) సీతను వెదకడానికి రాముడు అన్ని దిశలకూ, వానరులను పంపాడు.

9.క్రింది వానిలో ఒక దానికి 20 వాక్యాలలో సమాధానం రాయండి. 1× 4 = 4

i ) " ఆశ ఖరీదు అణా " పాఠంలోని తాత పాత్ర స్వభావం ఎట్టిది ?

ii ) " తెరిచిన కళ్లు " నాటికలో , డాక్టర్ కళ్ళను సత్యం ఏ విధంగా తెరిపించాడు ?

ఇచ్చిన ప్రశ్నలలో ఒక ప్రశ్నకు జవాబు వ్రాయాలి 1×4= 4

అక్షరదోషాలు లేని సమగ్రమైన జావాబుకు పూర్తి మార్కులు

i ) జవాబు

ఈ నాటికలోని తాత, 33 సంవత్సరాలు సర్కారీ నౌఖరీ చేసి, ఇప్పుడు పింఛనీ తీసుకుంటున్నాడు. ఈయనకు తొమ్మండుగురు పిల్లలు. ఇంకా ఈయన నలుగురు కూతుళ్ళకి, పెళ్ళి అవ్వాలి. పెళ్ళి అయిన ఇద్దరు

కొడుకులకు, ఉద్యోగాల్లేవు. మిగిలిన పిల్లల చదువుకు తాత వద్ద డబ్బులేదు. తోచకపోతే తాత పాటలు పాడుకుంటూ ఉంటాడు. తాత, ఆయన భార్య, ఆయన సంతానం, అందరూ హాయిగా, రెండు గదుల్లో కాలక్షేపం చేస్తూ, ఒకరినొకరు ఆప్యాయంగా పిలుచుకుంటూరు. ఈ తాతకు, అన్నీ సమస్యలే. ఈయన చేతిలో కాణీ లేదు. తాత పెద్ద కోడలు, ప్రసవ వేదన పడుతోంది. చిన్న కోడలికి జ్వరం. తాత శరీరంలో, రకరకాల జబ్బులు ఉన్నాయి. కాని తాతపై ఆ ఇంట్లో వారందరికీ, పెద్ద అభిమానం. ఈ తాత, యువకుడికి, మనుషుల్లోని మంచినీ, లోకంలోని ఆనందాన్నీ, బొమ్మలుగా వెయ్యమని సలహా చెప్పాడు. తాత, ఉపకార స్వభావం కలవాడు, ఇందిర అన్నకు, ఏక్సిడెంటు అయినప్పుడు, ఇందిరకు, ధైర్యం చెప్పి, ఆమె అన్నకు తాత సాయం చేశాడు.

జీవితంలో ఎదురయ్యే కష్టాలను ఎదుర్కోలేక, నిరుద్యోగ జీవితంతో, డబ్బుల్లేక, యువకుడు, కృష్ణవేణి, ఇందిర అన్న, చనిపోదామనుకున్నారు. అప్పుడు తాత, వారికి, ధైర్యం చెప్పాడు. బ్రతకలేక చావడం, మంచిది కాదని, వారికి తాత సలహా చెప్పాడు. బతకడంలో ఎంతో మాధుర్యం ఉందనీ, వారందరికీ ముందు ధైర్యం కావాలనీ, తాత సలహా చెప్పాడు. తమను తాము అసహ్యించుకోకూడదనీ, దుఃఖాన్ని సానుభూతితో చూడడానికి ప్రయత్నించమనీ, ధైర్యంగా బతికి చూడమనీ, యువతీ యువకులకు, తాత తన జీవితానుభవసారాన్ని అందించాడు. కృష్ణవేణికీ, ఇందిరకూ వారు స్త్రీలుగా జన్మించినందుకు, వారి జీవితాన్ని సఫలం చేసుకోండని, తాత సలహా ఇచ్చాడు. అందరికీ తాత అణా కాఫీ ఇప్పించాడు. వారికి జీవితంపై తిరిగి ఆశలు పుట్టించాడు. మనిషికి ఒక అణాతో, అందరికీ తాత, వారి జీవితాలపై ఆశ కల్పించాడు. తాత ఆశాజీవి. ధైర్యశాలి. జీవితాన్ని లాటరీగా చూడాలని, ఒక లాటరీలో పోతే, మరో లాటరీ కోసం ఎదురుచూడాలనీ తాత దగాపడిన తమ్ముళ్ళకు, చెల్లెళ్ళకూ హితం ఉపదేశించాడు.

ii ) జవాబు .

'సత్యం', కంటి వైద్యుడు డా|| సుదర్శన్ వద్ద, సహాయకుడిగా, జూనియర్ డాక్టరుగా, ఉండేవాడు. సత్యం, డాక్టరుకు నీడలా ఉండి, ఆయనకు బాగా సాయం చేసేవాడు. ఆ డాక్టరు సుదర్శన్, మంచి పేరు గల డాక్టరు. పుట్టు గ్రుడ్డివార్కి ప్రమాదంలో కళ్ళుపోయిన వార్కి ఆపరేషన్ చేసి, తిరిగి వారికి పూర్తి చూపు తెప్పించేవాడు. సత్యానికి, చిన్న కేసులయినా చేయడానికి సరిపడ విద్య, తన పెద్ద

డాక్టరు సుదర్శన్ దగ్గర, నేర్చుకోవాలనే మంచి పట్టుదల ఉండేది. తనకు కొంచెం కంటి వైద్యం నేర్పమని, సత్యం, డా|| సుదర్శనను, ఎన్నోసార్లు, ఎంతగానో, బ్రతిమాలాడు. కాని స్వార్థపరుడైన ఆ డాక్టరు, అందుకు అంగీకరించలేదు. సత్యాన్ని ఆపరేషన్ గది దగ్గరికి కూడా ఆయన రానిచ్చేవాడు కాదు.

సత్యం మాత్రం, డాక్టరు దగ్గర గల విద్య ఆయనతోనే పోగూడదని, జీవితం క్షణభంగురమనీ, పుట్టబోయే వారికి కూడా దారి చూపే వెలుగు ఉండాలనీ, తనకు విద్య నేర్పమనీ, డాక్టరును ప్రాధేయపడి, ఆయన పాదసేవ చేశాడు. డాక్టరు ససేమిరా, సత్యానికి విద్య చెప్పనన్నాడు. సత్యం, పట్టుదల గలవాడు. అందుకే డాక్టరుకు తెలియకుండా, ఆయన రాసుకున్న నోట్సును అంతా చదివాడు. డాక్టరు వద్దన్నా, ఆయన ఆపరేషన్ చేసేటప్పుడు, రంధ్రంలో నుండి, అంతా చూసేవాడు. ఒక్కొక్కసారి నర్సు వేషం వేసుకొని, డాక్టరుకు తెలియకుండా, ఆపరేషన్ సమయంలో, ఆయన ప్రక్కనే ఉండి, కంటి వైద్యంలో మెలకువలను గ్రహించాడు. ఒకసారి రైలు ప్రయాణంలో డాక్టర్ సుదర్శన్ కంట్లో నిప్పురవ్వలు పడి, ఆయన కళ్ళుపోయాయి. డాక్టరూ, ఆయన భార్యా, ఏడ్చారు. డాక్టరుకు పశ్చాత్తాపం కలిగింది. ఎవరికీ తన విద్య చెప్పలేకపోయానని, అప్పుడు డాక్టరు బాధపడ్డాడు.

కంటి వైద్యం తెలిసిన సత్యం, డాక్టరుకు ఆపరేషన్ చేసి, తిరిగి చూపు తెప్పించాడు. ఈ విధంగా, సత్యం, డాక్టర్ గారి, కళ్ళనే కాక, మనోనేత్రాల్ని

10.క్రింది వానిలో ఒక దానికి 20 వాక్యాలలో సమాధానం రాయండి. 1×5=5

i ) శతక లక్షణాలను తెలిపి , ఒక భక్తి శతకం గురించి క్లుప్తంగా రాయండి ?

ii ) పెద్దన కవిత్వం ఎటువంటిది ?

ఇచ్చిన ప్రశ్నలలో ఒక ప్రశ్నకు జవాబురాయాలి .

అక్షరదోషములు లేని సమగ్రమైన జావాబుకు పూర్తి మార్కులు.

జవాబులు

i ) తెలుగు సాహిత్యంలో శతక ప్రక్రియ కు విస్తృత ప్రచారం ఉన్నది , శతకాలలోని ఒక్క పద్యం అయిన కంఠస్తం లేని వ్యక్తి తెలుగు సమాజంలో ఉండడు ఆనటంలో అతిశయోక్తి లేదు. ప్రతి వారు జీవితంలో ఏదో ఒక సందర్భంలో శతక పద్యాలు నేర్చుకుంటారు ,శతకములో శతం అంటే సంస్కృతంలో 100 అని అర్థం .100 పద్యాలు లేదా అంతకంటే ఎక్కువ రచనకు శతకం అని పేరు ,శతకాల్లో నీతి, భక్తి, హాస్య, వైరాగ్య వ్యాజస్తుతి, శృంగార మొదలైన భేదాలు ఉంటాయి , బద్దెన , వేమన , ఏనుగు లక్ష్మణ కవి, మారద వెంకయ్య మొదలైన శతక కవులు వైతిక విలువలు పెంపొందించే శతకాలు రాశారు. శతక లక్షణాలు

1.శతకముల లో సంఖ్య నియమం ఉంటుంది. సహజంగా శతకానికి 108 పద్యాలు ఉంటాయి.

2శతకంలో సంఖ్యకు ప్రాధాన్యం ఉంటుంది .100, 101, 108 ,116 పద్యాలు ఉండవచ్చును

3.వృత్త నియమము ఉంటుంది, శతకం ఏదైనా ఒక వృత్తంలో ఉండాలి ఆటవెలది , సీసం , ఉత్పలమాల, చంపకమాల మొదలైన పద్యాలలో శతకం మొదలుపెడితే అదే పద్యంలో మాత్రమే ఆ శతకాన్ని పూర్తి చేయాలి అనే నియమం ఉంటుంది,

4 శతకం లో ప్రతి పద్యం చివర మకుటం ఉంటుంది ,ఈ మకుటం ఒక పదంగా కానీ, సగం పాదం గా గాని, ఒక పాదం గా గాని , రెండు పాదాలుగా గాని ఉంటుంది. ముకుటు అంటే కిరీటం , ఈ మకుటం పదాలే శతకానికి శీర్షికగా ఉంటాయి

5. భక్తి, కరుణ, హాస్య శృంగార రసాలు శతకం లో పోషింప బడతాయి

6. సులభమైన శైలిలో, సహజ సుందరంగా ఉంటుంది ,భావానికి ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది , వేమన శతకం

17వ శతాబ్దికి చెందిన వేమన ఈ శతకాన్ని రాశాడు .ఈయన ప్రజాకవి వేమన గురువు లంబికా శివయోగి వేమన తాత్వికుడు , సత్యవాది , సంఘ సంస్కరణ అభిలాష కలవాడు , అంతకంటే గొప్ప మానవతావాది ప్రజల భాషలో ప్రజల కొరకు సామాజిక, నైతిక , వేదాంత సంబంధమైన విషయాలను చెప్పాడు. తర్వాత సంస్కర్తలకు మార్గదర్శి అయ్యాడు తెలుగు పద్యాన్ని ప్రజల నాలుకల మీద నిలిపిన మహానుభావుడు దాదాపు మూడు వేల పైచిలుకు పద్యాలు వేమన రాశాడు వేమన పద్యాలు భాషలో, భావంలో, శైలిలో అచ్చమైన తెలుగుదనం కలిగివున్నాయి , తేనెలొలికే తెలుగు పదాలతో, చక్కని దృష్టాంతాలతో పద్యాలు చెప్పేనైపుణ్యం ఆయన సొంతం , సంఘాన్ని సంస్కరించడానికి వేమన తన కవిత్వాన్ని ఆయుధంగా వాడాడు , మచ్చుకు ఒక ఉదాహరణ. * చెప్పులోని రాయి చెవిలోని జోరీగ కంటిలోని నలుసు కాలి ముల్లు ఇంటిలోని పోరు ఇంతింత కాదయా " విశ్వదాభిరామ వినుర వేమ"

ఈ పద్యంలో చెప్పు లో ఉండే రాయి చెవిలో మారుమ్రోగే జోరీగా, కంటిలోని నలుసు, కాలికి గుచ్చుకున్న ముల్లు, ఇంటిలోని పోరు ఇవి కలిగించే బాధ ఇంత అని చెప్పడానికి సాధ్యం కాదు అని చాలా చక్కగా

ii జవాబు

పెద్దన కవిత్వం 1. ప్రబంధానికి నియమాలు ఏర్పరచాడు , ఆ విధంగా నా మను- చరిత్ర రాశాడు.

2 సంస్కృతాంధ్ర భాషా పదాలను చాలా రమణీయంగా ప్రయోగించాడు

3 పెద్దనగారి రచన అల్లిక జిగిబిగి .

4.కావ్య కథను చెప్పడంతో పెద్దన పేరుగాంచాడు .

5. చతురవచోనిధి పెద్దన

6. వ్యంగత కూడా పెద్దనగారి కలిత్యంలో  కనబడుతుంది.

***